ప్రజాశక్తి

శుక్రవారం 12 ఏప్రిల్ 2024

రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్న చిన్నారులు

ఎన్నికల వేళ అటు..ఇటు..!

- మారుతున్న పార్టీ కండువాలు
- మొన్న ఆ పార్టీ.. నేడు ప్రత్యర్థి పార్టీలోకి వలస
- చేరికలను ప్రోత్సహిస్తున్న టిడిపి, వైసిపి నేతలు

ఉమ్మడి అనంతపురం జిల్లా రాజకీయాలు రోజురోజుకు వేడెక్కుతున్నాయి. నాయకులు సుడిగాలి ప్రచారాలతో హోరెత్తిస్తున్నారు. ఎలాగైనా గెలవాలన్న ఉద్దేశంతో సర్వశక్తులను ఒడ్డుతున్నారు. ఏ ఒక్క అవకాశాన్నీ వదులుకోకుండా సర్వశక్తులనూ ఒడ్డుతున్నారు. ఈ సమయంలో పక్క పార్టీలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులకు గాలం వేస్తున్నారు. ఎలాగైనా వారిని తమ వైపు తిప్పుకుని వారి వద్ద ఉన్న కొద్దిపాటి ఓటు బ్యాంకును సొంతం చేసుకోవాలని పావులు కదుపుతున్నారు. జిల్లాలో టిడిపి, వైసిపి రెండు పార్టీలూ ఈ పద్ధతిని చాలా వేగంగా కానిస్తున్నారు. దాదాపు అన్ని నియోజకవర్గాల్లో కండువాలు అటు.. ఇటు మారుతున్నాయి. కొందరు నాయకులు అయితే ఉదయం ఒక పార్టీలో రాత్రి మరొక పార్టీలో ఉంటున్నారు. అభ్యర్థులు అయితే తమ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు జరుగుతున్నాయని తెలిసేలా చేరికలను ప్రోత్సహిస్తూ తమ బలం పెరిగింది అనేలా ప్రచారం చేసుకుంటున్నారు.

పజాశక్తి - అనంతపురం ప్రతినిధి

గత ఎన్నికలతో పోలిస్తే ఈ సారి పోటీ హోరాహోరీగానే సాగుతోంది. అభ్యర్థులను ముందస్తుగా ప్రకటించేయడం, నామినేషన్ల కంటే ముందుగానే ఒక విడత ప్రచారం ముగించడం లాంటి కార్యక్రమాలతో పార్టీలు ముందుకు సాగుతున్నాయి. ఇందులో భాగంగా ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అధికార, ప్రతిపక్ష పార్టీలు కలిసొచ్చే నాయకులను తమ పార్టీలోకి చేర్చుకునేందుకు సిద్ధపడుతున్నారు. గతంలో వారితో ఎంతటి వైరం ఉన్నా వాటిని పక్కన బెట్టి వారి పార్టీ కండువాను వేసేస్తున్నారు. దీంతో రాత్రికిరాత్రే సమీకరణాలు మారుతున్నాయి. ఉమ్మడి జిల్లాలోని 14 నియోజకవర్గాల్లోని ఇదే పరిస్థితి కన్పిస్తోంది. కొన్ని నియోజకవర్గాల్లో అయితే ఏకంగా ప్రతి రోజు కండువాలు కప్పే కార్యక్రమాన్ని ఒక దినచర్యగా చేస్తున్నారు. ప్రతి రోజూ వార్డుల వారీగా తమ పార్టీలో చేరుతున్నారంటూ ప్రకటనలు చేస్తున్నారు. ముఖ్య నాయకులతో పాటు ప్రజాప్రతినిధులు కూడా పార్టీలు మారుతుండడం గమనార్హం. ఈ మధ్యనే అనంతపురం అర్బన్, కదిరి, హిందూపురం, తాడిపత్రి, రాయదుర్గం, గుంతకల్లు నియోజకవర్గాల్లో ఏకంగా కార్పొరేటర్లు, కౌన్సిలర్లు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. అదే క్రమంలో టిడిపి నుంచి వైసిపిలోకి చేరికలు కొనసాగుతున్నాయి. గురువారం నాడు గుంతకల్లు నియోజకవర్గంలో ఏకంగా ఐదుగురు వైసిపి తాజా కౌన్సిలర్లు, ఒక మాజీ కౌన్సిలర్లు ఆపార్టీని వీడి టిడిపిలో చేరారు.

భవిష్యత్తుపై భరోసా

పార్టీలు మారే సమయంలో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న అభ్యర్థులు నాయకులకు భారీ ప్యాకేజీలను హామీల రూపంలో గుప్పిస్తున్నారు. అధికారం లోకి వస్తే పదవులు ఇస్తామని, నగదు సాయం చేస్తామని, పోలీసు కేసులు కొట్టి వేయిస్తామనే హామీలతో ద్వితీయ, తృతీయశ్రేణి నాయకులను వారివైపు తిప్పుకుంటు న్నారు. కండువాలు మార్చే క్రమంలో కుల సమీకరణలు కూడా భారీగా కన్పిస్తున్నాయి. ఆ ప్రాంతంలో బలమైన సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకున్ని గుర్తించి వారి పార్టీలోకి రావాలని ఆహ్వానిస్తున్నారు. భవి ష్యత్తుపై లెక్కలు వేసుకుంటున్న కుల రాజకీయ నాయకులు పార్టీల్లోకి చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారు. కొత్త వారిని పార్టీలోకి తీసుకునే సయమంలో అప్పటికే పార్టీలో ఉన్న స్థానిక నాయకులు కొత్తగా చేరేవారిని వ్యతిరేకిస్తున్నారు. ఉదయం ఓ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సాయంత్రం సరికి ప్రత్యర్థి పార్టీలోకి చేరిపోతున్నారు. గంటల వ్యవధిలోనే నాయకుల కండువాలు ఇట్టే మారుతున్నాయి. కనీస ప్రభావం చూపే నాయకున్ని ఎవరినీ వదలకుండా లాగేందుకు టిడిపి, వైసిపి రెండూ గట్టిగానే ప్రయత్నిస్తున్నాయి.

ముఖ్యనేతలు సైతం కండువాలు మార్చేస్తున్నారు..!

ద్వితీయ శ్రేణి నాయకులే కాదు.. ఏకంగా టికెట్ ఆశించిన నియోజకవర్గ ముఖ్య నాయకులు సైతం పక్క పార్టీలోకి దూకేస్తున్నారు. ఇప్పటికే కళ్యాణదుర్గం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఆ పార్టీని వీడిని వైసిపిలో చేరారు. ఇక హిందూపురం వైసిపి మాజీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్ సైతం ఆ పార్టీకి గుడ్‌పై చెప్పి చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరారు. కదిరిలో అత్తార్ చాంద్‌బాషా టిడిపిని వీడి వైసిపిలో చేరారు. రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి వైసిపిని విభేదించి బిజెపిలో చేరారు. ఇలా గత రెండు వారాల్లో పదుల సంఖ్యలోనే ముఖ్య నాయకులు పక్క పార్టీలోకి దూకేశారు.

జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరుతున్న కళ్యాణదుర్గం టిడిపి ఇన్‌ఛార్జి మాదినేని ఉమామహేశ్వరనాయుడు(ఫైల్‌ఫొటో)

చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపిలో చేరుతున్న హిందూపురం వైసిపి మాజీ సమన్వయకర్త మెహమ్మద్ ఇక్బాల్

హిందూపురం ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లిములు

ఘనంగా ఈదుల్ ఫితర్

- ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు
- పలువురి శుభాకాంక్షలు

సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఈదుల్‌ఫితర్ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం నాడు అన్ని ప్రాంతాల్లోనూ ముస్లిములు పండుగను సంబరంగా జరుపుకున్నారు. రంజాన్ మాసంలో నెల రోజులపాటు ముస్లిం సోదరులు చేపట్టిన ఉపవాస దీక్షలు బుధవారంతో ముగిశాయి. ఉపవాస దీక్షల అనంతరం గురువారం నాడు ఈదుల్ ఫితర్‌ను జరుపుకున్నారు. ఎండలు అధికంగా ఉన్నందున ఉదయం 9 గంటలలోపు ప్రార్థనలు ముగించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. పుట్టపర్తితో పాటు హిందూపురం, పెనుకొండ, కదిరి, ధర్మవరంతో పాటు అన్ని మండల కేంద్రాల్లోని ఈద్గా మైదానాల్లో ఉదయం నిర్వహించిన ప్రార్థనల్లో వందలాది మంది ముస్లిములు పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మసీదు మౌలానాలు, పెద్దలు పవిత్ర రంజాన్ విశిష్టతను తెలియజేశారు. ప్రతి ఒక్కరూ సేవ, సాయం, ధాతృత్వం, ధార్మిక చింతన కలిగి ఉండాలని ఉపదేశం ఇచ్చారు. న్నికల సమయం కావడంతో అభ్యర్థులు అందరూ ఆయా ప్రాంతాల్లో ఈద్గాల వద్దకెళ్లి ముస్లిములకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజాశక్తి -పుట్టపర్తి అర్బన్

జిల్లాలో పోలీసుల విస్తృత తనిఖీలు

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

శ్రీ సత్యసాయి జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడంలో భాగంగా ఎస్పీ మాధవరెడ్డి సూచనల మేరకు అన్ని ప్రాంతాల్లోనూ పోలీసులు విస్తృత తనిఖీలు చేస్తున్నారు. ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా మద్యం, డబ్బు, అక్రమ రవాణా జరగకుండా పోలీసులు జిల్లా వ్యాప్తంగా విస్తత తనిఖీలను నిర్వహిస్తున్నారు. జిల్లాలో పోలీసు అధికారులు, సిబ్బంది, కేంద్ర బలగాలు, (బిఎస్ఎఫ్)తో కలిసి ఎన్నికల వేల వాహనాలను తనిఖీలు చేపట్టారు. మండలాల పరిధిలోని ఎస్‌హెచ్ఒలు సిబ్బందితో వెళ్లి గ్రామాలను సందర్శిస్తున్నారు. గ్రామ సభలు నిర్వహించి ప్రజలతో మాట్లాడుతున్నారు. ప్రశాంతంగా సార్వత్రిక ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఏటువంటి అల్లర్లకు, ఘర్షణలకు పాల్పడొద్దని చెబుతున్నారు. ఘర్షణలకు పాల్పడే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు

ఆసుపత్రిలో అన్నదానం

హిందూపురం : హిందూపురం డివిజన్ వ్యవసాయ శాఖలో డిప్యూటి డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న అల్తాఫ్ అలీ ఖాన్ గురువారం నాడు అనంతపురం సర్వజన అసుపత్రిలో తన కుమార్తెలు ఉజ్మ, తజ్కియలతో కలిసి రోగులకు అన్నదానంతో పాటు పండ్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తన భార్య రహీమున్నీసా వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యం

సిడబ్ల్యూసి సభ్యుడు ఎన్.రఘువీరారెడ్డి

ప్రజాశక్తి-మడకశిర

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓటర్లతో మాట్లాడుతున్న రఘువీరారెడ్డి

కాంగ్రెస్ పార్టీతోనే అభివద్ధి సాధ్యమని సిడబ్ల్యుసి సభ్యుడు, మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి తెలిపారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని అమరాపురం మండలం గునేహళ్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి హయాంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేశామన్నారు. అలాంటి అభివృద్ధి జరగాలంటే మరొకసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలన్నారు. అర్ధాంతరంగా నిలిచిపోయిన హంద్రీనీవా కాలువ పనులను వెంటనే పూర్తి చేయడానికి తమ వంతుగా కషి చేస్తామన్నారు. శ్రీరామరెడ్డి మంచినీటి పథకం ద్వారా నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికీ, ప్రతి ఇంటికీ మంచినీటి సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. నిరుద్యోగులు వలస పోకుండా మడకశిర సమీపంలో ఇండస్ట్రియల్ ఏరియాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మడకశిర కాంగ్రెస్ అభ్యర్థి సుధాకర్, కన్వీనర్లు గురుమూర్తి, గౌడ్ అప్ప, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉప సర్పంచిపై చర్యలు తీసుకోవాలి

గ్రామపంచాయతీ కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి-గోరంట్ల

గోరంట్ల మేజర్ గ్రామపంచాయతీలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న వినోద్‌ను దుర్భాషలాడిన ఉప సర్పంచి రాజారెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం గ్రామపంచాయతీ కార్మికులు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అలాగే పట్టణంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. వారు మాట్లాడుతూ దళితులను చులకనగా చూడటం తగదన్నారు. దీనిపై గ్రామ కార్యదర్శి బాబురావు మాట్లాడుతూ ఎలక్ట్రీషియన్ పట్ల ఉప సర్పంచి దురుసుగా మాట్లాడడం బాధాకరం అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు న్యాయం జరిగేంత వరకూ కార్మికులకు అండగా ఉంటామని తెలిపారు.

గోరంట్ల ఉపసర్పంచిపై చర్యలు తీసుకోవాలని ఆందోళన చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు

గోరంట్ల ఉప సర్పంచిని తొలగించాలి : సిఐటియు

ముదిగుబ్బ : గోరంట్ల మేజర్ పంచాయతీలో పని చేస్తున్న ఎలక్ట్రీషియన్‌ను దుర్భాషలాడిన, కార్మికులను కించ పరచిన ఉపసర్పంచి రాజారెడ్డిని వెంటనే పదవి నుంచి తొలగించాలని సిఐటియు మండల కార్యదర్శి ఆటో పెద్దన్న డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికులు, ఎలక్ట్రీషియను, వాటర్ మ్యాన్లు పని చేయకపోతే ప్రజల జీవనం దుర్భరమవుతుందన్నారు. అలాంటి వారిని అధికార మదంతో దూషించడం చట్టరీత్యా నేరమని, వెంటనే రాజారెడ్డి ఎలక్ట్రీషియన్‌కు బే షరతుగా క్షమాపణ చెప్పాలని, భవిష్యత్తులో నోరు అదుపులో పెట్టుకొని కార్మికులను మర్యాదపూర్వకంగా మాట్లాడాలని డిమాండ్ చేశారు. లేనిచో సిఐటియు, దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిం చారు. అలాగే పారిశుధ్య కార్మికులకు అధికారులు సకాలంలో వేతనాలు, అరియర్స్ చెల్లించాలని కోరారు.

ప్రజల తలరాత మార్చే ఎన్నికలు : పల్లె

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

ప్రజల తలరాత మార్చే ఎన్నికలని, వీటిని ఆషామాషీగా తీసుకోవద్దని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి, హిందూపురం టిడిపి ఎంపి అభ్యర్థి పార్థసారథి సూచించారు. ఓడి చెరువులో గురువా రం ఏర్పాటు చేసిన పార్టీ సమన్వయ సమావేశంలో వారు మాట్లాడుతూ టిడిపి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని కోరారు. ముందుగా ముస్లింలకు రంజాన్ సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు. వైసిపి పాలనలో సిఎం జగన్ అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేశారని, టిడిపి వస్తేనే అన్ని వర్గాలకు మేలు చేకూరుతుందన్నారు. టిడిపి హయాంలో కియా లాంటి పరిశ్రమలు రావడం వల్ల నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కాయన్నారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపిగా పార్థసారధిని, పుట్టపర్తి ఎమ్మెల్యేగా పల్లె సింధూరరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం అమడగూరు మండలంలోని జౌకుల గ్రామానికి చెందిన 4 వైసిపి కుటుంబాలు, ఓడి చెరువుకు చెందిన బాబ్‌జాన్ పల్లె, బికె పార్థసారధి సమక్షంలో టిడిపిలో చేరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జయచంద్ర, పిట్టా ఓబుల్‌రెడ్డి, నాయకులు జయన్న, కృష్ణమూర్తి, డాక్టర్ పొగాకు జాకీర్, రామాంజనేయులు, పీట్ల సుధాకర్, అంజనప్ప, తుమ్మల మహబూబ్‌బాషా, ఆరిఫ్‌ఖాన్, నిజాంఖాన్, సర్పంచి శంకర్‌రెడ్డి, ఎంపిటిసి శ్రీనివాసులు, నరసింహారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, కొండే ఈశ్వరయ్య, ఓబుల్‌రెడ్డి, కంచి సురేష్, గంటా శ్రీనివాసులు, నాగేంద్ర, నాగరాజు, కుమార్ రాయల్, శ్రీనివాసులు, మీసేవ సుధాకర్, అంజనరెడ్డి, గిరినాథ్‌రెడ్డి, మస్తానమ్మ, పాలెమ్మ, ఆశాబి, భాగ్యమ్మ పాల్గొన్నారు.

పల్లె, బికె పార్థసారధి సమక్షంలో టిడిపిలో చేరిన నాయకులు

వైసిపికి రామ్,లక్ష్మణ్ రాజీనామా

విలేకరులతో మాట్లాడుతున్న లక్ష్మణరావు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

మున్సిపాలిటీలోని 7వ వార్డు కౌన్సిలర్ లక్ష్మణరావు గురువారం వైసిపికి రాజీనామా చేశారు. పట్టణంలోని తన కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజీనామా లేఖను వైసిపికి పంపినట్లు తెలిపారు. కవలలు అయిన రామ్, లక్ష్మణ్‌లకు పట్టణంలో మంచి పట్టు ఉంది. ముఖ్యంగా యువతలో వారంటే అభిమానం ఉంది. నియోజకవర్గంలో కూడా వారికి మంచి గుర్తింపు ఉంది. వీరు ఈ నెల 13వ తేదీ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరనున్నారు. లక్ష్మణరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఈ ఐదేళ్లలో పుట్టపర్తి అభివృద్ధికి చేసిందేమీ లేదన్నారు. మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసిందన్నారు. తాను పలు సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందన్నారు. పుట్టపర్తి అభివృద్ధిని కాంక్షించే ఆనాడు తాము టిడిపి నుంచి వైసిపిలో చేరామన్నారు. సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైనందునే మనస్థా పం చెంది వైసిపి సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నామన్నారు. రాష్ట్రంతో పాటు పుట్టపర్తి అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని నమ్మి మాత్ర సంస్థ లాంటి టిడిపిలో ఈ నెల 13వ తేదీ అనుచరులతో చేరుతామన్నారు. ఆ రోజు మూడు మండలాల్లో బైక్‌లు, ఆటోలతో భారీ ర్యాలీతో ప్రదర్శిస్తామన్నారు. అనంతరం హనుమాన్ సర్కిల్‌లో బహిరంగ సభలో మాజీ మంత్రి పల్లె సమక్షంలో పార్టీలో చేరతామన్నారు. అభిమానులు, అనుచరులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రామ్, లక్ష్మణ్ టిడిపిలో చేరుతారని ప్రకటన చేయడంతో మాజీ ఎమ్మెల్సీ, నియోజకవర్గ టిడిపి పరిశీలకులు బచ్చలి పుల్లయ్య, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణతో పాటు పలువురు నాయకులు లక్ష్మణరావును మర్యాదపూర్వకంగా కలిశారు. వారు పార్టీలోకి రావడాన్ని స్వాగతించారు.

ద్విచక్రవాహనాల దొంగ అరెస్టు

30 వాహనాలు స్వాధీనం

స్వాధీనం చేసుకున్న ద్విచక్రవాహనాలు, నిందితుల వివరాలను వెల్లడిస్తున్న సిఐ పుల్లయ్య

ప్రజాశక్తి-కదిరి టౌన్

ద్విచక్ర వాహనాల దొంగను అరెస్టు చేసి అతడి నుంచి 30 బైక్‌లు స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ సిఐ పుల్లయ్య తెలిపారు. సిఐ గురువారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కదిరి పట్టణంతో పాటు చుట్టుపక్కల మండలాల్లో నెల రోజుల నుంచి వరుసగా బైక్‌లు చోరీకి గురవడంతో ఫిర్యాదులు నమోదయ్యాయి. దీంతో పట్టణ సిఐ పుల్లయ్య ఆధ్వ ర్యంలో ఎస్ఐలు పీరునాయక్, బలరాం, బాబ్‌జాన్ గురువారం కదిరి పట్టణంలోని రాయచోటి రోడ్డులో వాహనాలు తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో అన్నమయ్య జిల్లా గాలివీడు మండలంలోని తూముకుం ట గ్రామానికి చెందిన వీరారెడ్డి నెంబర్ ప్లేట్ లేని వాహనంతో రాగా పట్టుకొని విచారించారు. వీరారెడ్డి మద్యం, జల్సాలకు అలవాటు పడి వ్యక్తిగత అవసరాల కోసం బైక్‌ల చోరీలకు పాల్పడుతు న్నట్లు విచారణలో వెల్లడైందన్నారు. ఇతడిపై గతంలో అనంతపురం, తాడిపత్రిలో పలు కేసులు నమోదయ్యాయి. పట్టుబడ్డ 30 వాహనాల విలువ సుమారు రూ. 15 లక్షలు ఉంటుందని, వాటిని కదిరి రూరల్, గాండ్లపెంట, రాయచోటి ప్రాంతాల్లో దొంగలించినట్లు గుర్తించామన్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినున్నట్లు తెలిపారు. కేసులో ప్రతిభ కనబరిచిన ఎస్‌లతో పాటు సిబ్బంది వేమనారాయణ, శంకర్‌రెడ్డి, గోవర్ధన్, రాజప్ప, చలపతి, వెంకటేష్‌నాయక్, శివ, రాజేంద్రలను డీఎస్పీ అభినందించారు.

విద్యార్థినిని అభినందిస్తున్న రఘువీరారెడ్డి

బంగారు పతకం సాధించిన విద్యార్థికి అభినందన

మడకశిర : నియోజకవర్గ పరిధిలోని అమరాపురం మండలం కెంపాక్కహట్టి గ్రామానికి చెందిన అనిత కర్నాటకలో ఎంకామ్ పూర్తి చేసి అందులో బంగారు పతకం సాధించింది. ఈ విద్యార్థినిని సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి గురువారం సన్మానించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా రఘువీరారెడ్డి పర్యటిస్తున్న సందర్భంగా బంగారు పతకం సాధించిన విద్యార్థిని గురించి తెలుసుకున్న రఘువీరారెడ్డి ఆమెను సన్మానించారు.

పూలే విగ్రహంకు పూల మాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కూటమి నాయకులు

ఆదర్శనీయుడు జ్యోతిరావు పూలే

జయంతి వేడుకల్లో నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

దేశ స్వాతంత్ర సమరయోధుల్లో ఆదర్శనీయుడు జ్యోతిరావ్ పూలే అని పలువురు కొనియాడారు. పూలే జయంతిని పురస్కరించుకుని వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల వారు గురువారం పట్టణంలోని సూగూరూ అంజినేయ ఆలయ సమీపం వద్ద ఉన్న మహాత్మ జ్యోతిరావ్‌పూలే విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. వైసిపి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆపార్టీ హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక పాల్గొని నివాళులు అర్పించారు. జ్యోతి రావ్ పూలే దేశానికి చేసిన సేవలు, స్త్రీ విద్యకు చేసిన కృషి అమోఘమన్నారు. అణచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి సాధికారత కోసం కషి చేసిన మహనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ, వైసిపి నాయకులు వేణురెడ్డి, నాగభూషన్ రెడ్డి, పాల్గొన్నారు. కూటమి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు రమేష్ కుమార్, సీనియర్ నాయకులు అమర్నాథ్, దుర్గా నవీన్, అంజినప్ప, జనసేన ఆకుల ఉమేష్, బిజెపి ఆదర్శ్ కమార్ పాల్గొన్నారు. వివిధ పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో డప్పుల పోటీలు

ప్రజాశక్తి-హిందూపురం

కుల వివక్ష పోరాట సమితి (కెవిపిఎస్) జిల్లా కార్యదర్శి రమణ ఆధ్వర్యంలో గురువారం పట్టణ సమీపంలోని సిపిఎం కొట్టాలలో డప్పుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ డప్పు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఈ పోటీలను నిర్వహించామన్నారు. పోటీల్లో గెలుపొందిన వారందరికీ ఈ నెల 14న అంబేద్కర్ జయంతి రోజున బహుమతులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు నారాయణ, గోపాలకష్ణ, వెంకటేష్, నారాయుడు, జ్యోతమ్మ, ఇళ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు నీలమ్మ, లక్ష్మీదేవి, అమ్మ సరస్వతమ్మ, భాగ్యమ్మ, మాధవి, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

డప్పు పోటీల్లో పాల్గొన్న డప్పు కళాకారులు

క్రమశిక్షణ, ధార్మిక చింతనల కలయికే రంజాన్

ప్రజాశక్తి-హిందూపురం

క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతన, నియమ నిష్టలతో కఠిన ఉపవాస దీక్షల కలయికే పవిత్ర రంజాన్ పండుగ అని అల్ హి లాల్ ఈద్గా మైదానంలో మౌలానా అబ్దుల్ మన్నన్, మేళాపురం సున్నీ జామియా మసీదు మౌలానా ఖమర్ ఆలి ఖాద్రి పేర్కొన్నారు. పట్టణంలో గురువారం ముస్లింలు రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. అల్ హి లాల్ పాఠశాల ఆవరణలో ఉన్న ఈద్గా మైదానం, మేళాపురం సున్నీ జామియా ఈద్గా మైదానం, కోట, రహమత్‌పురం, మోడల్ కాలనీ, శాంతినగర్, గౌసియా మసీదు, తదితర ప్రాంతాల్లో ప్రత్యేక ప్రార్థనలు ఆచరించారు. మౌలానాలు పండుగ విశిష్టతను వివరించారు. ఎపి ఆగ్రోస్ ఛైర్మన్ నవీన్ నిశ్చల్, వైసిపి నాయకులు వేణురెడ్డి, ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు శాంతమ్మ, దీపిక, టిడిపి, కాంగ్రెస్ పార్టీల ముఖ్య నాయకులు జామియా మసీదు కమిటీ ముతవల్లి నురుల్లా, సున్నీ జామియా మసీదు ముతవల్లి అమానుల్లా, దాదా మహమ్మద్, షాబుద్దీన్, సాదత్, నజీర్ అహ్మద్, బాబాఫకృద్దీన్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ జబివుల్లా ముస్లింలతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు శీతల పానీయాలు పంపిణీ చేశారు.

పలువురు రంజాన్ శుభాకాంక్షలు

రంజాన్ సందర్భంగా రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు ఈద్గా మైదానంలో ముస్లింలను కలిసి పండుగ శుభకాంక్షలు తెలిపారు. ఎపి ఆగ్రోస్ ఛైర్మన్, వైసిపి జిల్లా అధ్యక్షులు నవీన్ నిశ్చల్, ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు శాంతమ్మ, దీపిక, వేణురెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ ఛైర్మన్ జబివుల్లా, తదితరులు ప్రత్యేక ప్రార్థనల అనంతరం అందరికీ పండుగ శుభకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, వైసిపి నాయకులు డాక్టర్ బాషా, మార్కెట్ చాంద్‌బాషా, టిడిపి ఆధ్వర్యంలో రమేష్‌కుమార్, దుర్గా నవీన్, అమర్‌నాథ్, అంజనప్ప, హిదయతుల్లా, అన్వర్ తదితరలు పాల్గొన్నారు. వీరితో పాటు లైఫ్ వరల్డ్ ఛారిటబుల్ ట్రస్టు కన్వీనర్ ఉదయ్‌కుమార్, వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని అందరికీ శుభకాంక్షులు తెలిపారు.

ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

పుట్టపర్తి అర్బన్ : జిల్లా వ్యాప్తంగా గురువారం ముస్లింలు ఘనంగా రంజాన్ వేడుకలు జరుపుకున్నారు. ఉదయం మసీదులు, ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇమామ్ రంజాన్ పండుగ విశిష్టత గురించి ప్రసంగించారు. అనంతరం ఒకరికొకరు అలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. పలువురు పేదలకు దానధర్మాలు చేశారు. ముస్లింలకు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

కదిరి అర్బన్ : 30 రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని ఈద్గా మైదానంలో ముస్లింలు సామూహిక ప్రార్థనలు చేశారు. నమాజ్ పూర్తి చేసుకుని ఒకరి కొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఈద్గా మైదానాలకు పలువురు రాజకీయ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు చేరకుని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

కదిరి టౌన్ : పవిత్ర రంజాన్ పండుగ పురస్కరించుకొని పట్టణంలోని ఈద్గా మైదానంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్, పవన్‌కుమార్ రెడ్డి ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వారు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ముస్లింలు పెద్ద ఎత్తున కంది కుంట నివాసానికి వెళ్లి ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రార్థనలో కౌన్సిలర్లు ఆల్ఫాముస్తఫా, ఫయాజ్‌ఖాన్, మహబూబ్‌బాషా, బహువుద్దీన్, టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు. వేలాది మంది ముస్లింలు ప్రార్థనల్లో పాల్గొనడంతో స్థల సమస్య ఏర్పడింది. మత పెద్దలు సమీవుల్లా మౌలానా, షహామీర్ ఖాద్రి ప్రార్థనల్లో పాల్గొని రంజాన్ విశిష్టతను తెలిపారు. చివరకు కదిరి– హిందూపురం రహదారిపై కూర్చొని ప్రార్థనలు చేశారు. వేసవి దృష్ట్యా ఈద్గా మైదానంలో కమిటీ సభ్యులు నీడ ఏర్పాటు చేశారు. ప్రార్థనలో మాజీ మంత్రి మహమ్మద్ షాకీర్, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, వైసిపి నాయకులు పరికి సాధిక్, సాదత్ అలీఖాన్, ఎస్ఎండి ఇస్మాయిల్, ముస్లింలు పాల్గొన్నారు.

పుట్టపర్తి : కొత్తచెరువు మండల వ్యాప్తంగా ముస్లింలు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ముస్లింలు కొత్త చెరువులోనే ధర్మవరం రోడ్డులో ఉన్న ఈద్గా వద్దకు ర్యాలీగా వెళ్లి, అక్కడ మత పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుసూదన్‌రెడ్డి, ఈద్గా వద్ద ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

గాండ్లపెంట : మండల వ్యాప్తంగా ముస్లింలు రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈద్గా మైదానాలకు వెళ్లి సామూహిక ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

బత్తలపల్లి : మండలంలోని వివిధ గ్రామాల ముస్లింలు బత్తలపల్లిలోని మదీనా, జామీయా, నూర్జానీ మసీదుల్లో నమాజ్ చేశారు. అనంతరం ఈద్గా మైదానానికి ర్యాలీగా వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మౌలానా ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ చదివి బోధనలను వినిపించారు. అనంతరం కొందరు పేదలకు ఆర్థికసాయం చేశారు. పలు గ్రామాల్లో ముస్లింలు రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈద్గాల వద్ద అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎపి కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, బత్తలపల్లి–1 ఎంపీటీసీ సభ్యులు కోటి నరేష్‌కుమార్, వైసిపి నాయకులు కోటి సురేష్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కరీంసాబ్, సత్తార్, జిలాన్, బాబ్‌జాన్, అబ్దుల్ రజార్, జైలర్ బావా, జిక్రీయా, దాదాపీర్, చికెన్ దాదా, షాషా, మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు

రొద్దంలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ముదిగుబ్బ : స్థానిక జామియా మసీదు నుంచి ముస్లింలు పెద్దఎత్తున ర్యాలీగా కదిరి రైల్వే గేట్ ఈద్గాకు, పాతూరు నుంచి మరొక ఈద్గా వద్దకు చేరుకొని పవిత్ర రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నమాజు తర్వాత ఒకరికొకరు అలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్గా వద్ద టౌన్ సిఐ యతీంద్ర, ఎఎస్ఐ గిరి, సిబ్బంది శీన, వెంకటనారాయణ బందోబస్తు నిర్వహించారు.

మడకశిర : పట్టణంలోని ఈద్గాలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్‌కుమార్ ఈద్గా చేరకుని ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేసి ఆప్యాయంగా పలకరించి, ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లు పంచి పెట్టారు.

ఓబుళదేవరచెరువు : మండల వ్యాప్తంగా ముస్లింలు రంజాన్ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈద్గాలు, మసీదులకు వెళ్లి సామూహిక ప్రార్థనలు చేశారు. ముస్లిం మత పెద్దలు, ముతవల్లిలు రంజాన్ విశిష్టతను వివరించారు.

తలుపుల : రంజాన్ పండుగ సందర్భంగా మండల వ్యాప్తంగా ముస్లింలు వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈద్గాలు, మసీదులకు వెళ్లి సామూహిక ప్రార్థనలు చేశారు. ముస్లిం మత పెద్దలు, ఖాజీ అల్లా ప్రకాష్, ముతవల్లిలు పవిత్ర ఖురాన్, రంజాన్ విశిష్టతను వివరించారు.

రొద్దం : మండల వ్యాప్తంగా ముస్లింలు రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈద్గాలకు వెళ్లి సామూహిక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఈద్గాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ధర్మవరంలో చిన్నారుల ఆత్మీయ ఆలింగనం, ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి, ముస్లింలు

కదిరిలో శుభాకాంక్షలు తెలుపుతున్న మక్బూల్, అత్తార్

కదిరిలో ప్రార్థనల్లో పాల్గొన్న కందికుంట

పురంలో ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేస్తున్న నవీన్

మక్బూల్ సమక్షంలో వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-కదిరి టౌన్

గాండ్లపెంట మండలంలోని గాజులవారిపల్లి, పెద్దతండా పంచాయతీకి చెందిన పలువురు గురువారం వైసిపిలో చేరారు. ఇటీవల వైసిపి నుంచి టిడిపిలో చేరిన బి.బిప్లానాయక్, ఈ.రామ్లా నాయక్ తిరిగి వైసిపిలో చేరగా ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. మక్బూల్ మీడియాతో మాట్లాడుతూ వైసిపి ఆవిర్భావం నుంచి వీరు పార్టీ కార్యకర్తలుగానే కాకుండా వార్డు మెంబర్లుగా పని చేశారని, వారికి టిడిపి నాయకులు బలవంతంగా పార్టీ కండువా కప్పారని విమర్శించారు. వైసిపి కార్యకర్తలను భయపెట్టి టిడిపిలో చేర్చుకోవాలనే దుర్మార్గపు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి గోపాల్‌నాయక్, జై జవాన్ జై కిసాన్ ఆంజనేయులు నాయక్, తిమ్మప్పనాయక్, రాంప్రసాద్‌నాయక్, శ్రీనివాసులునాయక్, తదితరులు పాల్గొన్నారు.

మక్బూల్ సమక్షంలో వైసిపిలో చేరిన నాయకులు

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కదిరి టౌన్

తనకల్లు మండలం తవళం పంచాయతీలోని రాగినేపల్లి, మార్పురివాండ్లపల్లి గ్రామాలకు చెందిన 30 కుటుంబాలు గురువారం టిడిపిలో చేరాయి. వారికి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. కందికుంట మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల విసిగు చెందిన ఆ పార్టీ నాయకులు టిడిపిలో చేరుతున్నారన్నారు. ఎన్నికల్లో టిడిపి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో తనకల్లు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్‌పి కుంట మండలంలో 20 కుటుంబాలు

అలాగే ఎన్‌పి.కుంట మండలం గౌకనపల్లి పంచాయతీ లోని కమ్మగుట్టపల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు టిడిపిలో చేరాయి. రామగంగిరెడ్డి, కె.రమణ రెడ్డి, కె.మనోహర్‌రెడ్డి, వి.శివ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో కె. హనుమంతరెడ్డి, మేకల ఆంజనేయులు, కె.వెంకట్‌రెడ్డి, కె.వెంకటరమణారెడ్డి, ఎస్.ఓబుల్‌రెడ్డి, ఎస్.జగన్, వి.సురేష్, బి.దేవేంద్ర, వి.నాగరాజు, వి.రాఘవ, బి.వీరాంజనేయులు, వి.పవన్, వి.గోవింద్, బి.గంగయ్య, తదితరులు టిడిపిలో చేరారు. వారికి కందికుంట టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

కందికుంట సమక్షంలో టిడిపిలో చేరిన నాయకులు

వైసిపి నాయకుల ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-కొత్తచెరువు రూరల్

మండలంలోని కుడపగానిపల్లి పంచాయతీలోని వేమిలేటిపల్లి గ్రామంలో గురువారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తరపున ఆయన బావమరిది రాఘవరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి జగన్ పాలనలో అమలు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను, నియోజకవర్గంలో శ్రీధర్‌రెడ్డి చేసిన అభివృద్ధిని వివరిస్తూ ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జగన్మోహన్‌రెడ్డి, అబ్జర్వర్లు రమణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు రఘునాథరెడ్డి, పోతిరెడ్డి, ఎంపిటిసిలు శ్రీనివాసులు, సాంబ శివారెడ్డి, సర్పంచులు ప్రకాష్, కేశవరెడ్డి, నాయకులు శ్యాంసుందర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, నరసింహారెడ్డి, దాల్‌మిల్లు సూరి, పోతిరెడ్డి, శంకర్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో చేస్తున్న వైసిపి నేత రాఘవరెడ్డి, తదితరులు

అరాచక ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం

ప్రజాశక్తి-గోరంట్ల

రాష్ట్రంలో వైసిపి అరాచక ప్రభుత్వాన్ని గద్దె దింపి జగన్‌ను ఇంటికి పంపాలని టిడిపి హిందూపురం ఎంపీ, పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థులు బికె.పార్థసారధి, సవితమ్మ ప్రజలను కోరారు. వారు గురువారం పట్టణంలోరి చౌడేశ్వరి కాలనీ, ఆంజనేయస్వామి కాలనీ, కసిరెడ్డిపల్లి, తిప్పరాజుపల్లిలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి టిడిపి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఐదేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లారన్నారు. టిడిపి హయాంలో పెనుకొండ సమీపంలో కియా ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం వల్ల వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. వైసిపి మోస పూరిత వాగ్దానాలను నమ్మ వద్దని సూచించారు. కార్యక్రమంలో నాయకులు అశ్వర్థరెడ్డి, నరసింహులు, విద్యాధరణి, సుధాకర్‌రెడ్డి, గట్టు చంద్రశేఖర్‌రెడ్డి, బెల్లాలచెరువు చంద్ర, వేణు, జయరాం, మరిడిపల్లి నరసింహులు, గంగాధర్, రాజారెడ్డి, బాబు, మల్లికార్జున, శ్రీనివాసులు, బొబ్బిలి రామ్మోహన్, నరేంద్రరాయల్, వెంకట్‌రెడ్డి, జనసేన పార్టీ నాయకుడు సంతోష్, వెంకటేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రచార రథంపై నుంచి మాట్లాడుతున్న బికె పార్థసారథి, పక్కన సవితమ్మ

'సూపర్ సిక్స్' పథకాలపై విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో గురువారం తెలుగు తమ్ముళ్ల సూపర్ సిక్స్ పథకాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. 19వ వార్డులో తెలుగు యువత నాయకులు అంబులెన్స్ రమేష్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేసి పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించారు. 10వ వార్డు కోవెలకుంటపల్లి గ్రామంలో మున్సిపల్ టిడిపి ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి, పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ బెస్త చలపతి ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి పల్లె సింధూరరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రామకృష్ణ, నాయకులు గూడూరు ఓబులేసు, ఎన్.ఆంజనేయులు, పళ్ల వెంకటేష్, ప్లంబర్ నారాయణ, మాజీ కౌన్సిలర్ సత్యనారా యణ, ఓబులేసు, పాపారెడ్డి, గంగాధర్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే సూరి మద్దతుదారుల సమావేశం

ముదిగుబ్బ : మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్య నారాయణ అభిమానులు గురువారం పట్టణంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వారంతా ఏకతాటిపైకి వచ్చి మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఎమ్మెల్యేగా పోటీ చేయాలని నిర్ణయం తీసుకొన్నారు. ఈ మేరకు సూరిని కలిసి ఎమ్మెల్యే అభ్యర్థిగా ధర్మవరం నియోజకవర్గంలో పోటీ చేయాలని కోరతామన్నారు. ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధి ఒక్క సూరితోనే సాధ్యమని అభిప్రాయపడ్డారు. తామంతా కష్టపడి సూరిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని మండల నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో నారాయణస్వామి, దేవేందర్ నాథ్‌రెడ్డి, బాల భాస్కర్, లక్ష్మీనారాయణ, జయకృష్ణ, రెడ్డప్ప, పాల్గొన్నారు.

కళాకారులను విస్మరించిన వైసిపి

ధర్మవరం టౌన్ : వైసిపి ప్రభుత్వం కళాకారులను పూర్తిగా విస్మరించిందని కళాకారుల ఐక్యవేదిక ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడు బెస్త శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన కళాకారులు మోహన్‌నాయుడు, శ్రీరామ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. అంతరించిపోతున్న కళలను కాపాడాలని, 45 ఏళ్లు దాటిన ప్రతి కళాకారుడికి నెలకు రూ. 6వేల పింఛను ఇవ్వాలన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో కళా రంగానికి రూ. 100కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి నియోజక వర్గంలో కళాకారులకు కాలనీ ఏర్పాటు చేసి ఆ కాలనీలో గుడి, బడి కోసం మూడెకరాల స్థలం కేటాయించాలని కోరారు.

పూలే సేవలు భావితరాలకు ఆదర్శం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి జ్యోతిరావు పూలే అని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్‌యాదవ్ పేర్కొన్నారు. పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని పూలే విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. సత్యకుమార్ మాట్లాడుతూ పూలే సేవలు, సంఘ సంస్కరణలు భావితరాలకు ఆదర్శం అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ప్రతి బడుగు, బలహీన వర్గాలపై ఉందన్నారు. కుల వివక్ష నిర్మూలనకు విశేష కృషిచేసిన మహ నీయుడు పూలే అన్నారు. కార్యక్రమంలో నాయకులు కమతం కాటమయ్య, పరిశే సుధాకర్, పురుషోత్తంగౌడ్, తలారి చంద్రమోహన్ బాబు, బొట్టు కిష్ట, పల్లపు రవీంద్ర, జింకల రాజన్న, పూజా మొబైల్స్ సాయి, ఊట్ల నరేంద్ర, జింక చంద్రశేఖర్, సాకే ఓబులేసు, గుండా పులయ్య, కంచం లీలావతి, జయశ్రీ, శంకరచంద్ర పాల్గొన్నారు.

పురంలో పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

యుటిఎఫ్ ఆధ్వర్యంలో..

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు శెట్టిపి జయచంద్రారెడ్డి, నాయకులు రామకృష్ణనాయక్, రామాంజనే యులు, సకల చంద్రశేఖర్, పెద్దకోట్ల సురేశ్, దాసరి నాగేంద్ర, అమరనారాయణరెడ్డి, లక్ష్మీనారా యణ, నాగేశ్వర్‌రెడ్డి, నాగరాజు, కృష్ణతేజ, వేణుగోపాల్, ఆంజనే యులు, గడ్డం రామ్మోహన్, బాలగుండ్ల ఆంజనేయులు, సాయిగణేశ్, శ్రీనివాసులు, ఉమామహేశ్వర్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బిసి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నాయకులు ఈశ్వరయ్య, బలరాముడు, యజ్ఞన్న, బికె.ముత్యాలప్ప, ఉరుకుందప్ప, నాగభూషణం, నరసింహులు, ఆర్టీసీ లక్ష్మన్న, నారాయణ స్వామి, మల్లికార్జున, తదితరులు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూరి వర్గీయులు డిష్ రాజు, చిగిచెర్ల అరవిందరెడ్డి, గొట్లూరు చంద్ర, తుంపర్తి పరమేశ్, దుస్సా క్రిష్ణ, సరితాల దస్తగిరి, నారాయణస్వామియాదవ్, గోపాలక్రిష్ణ, చిలకం సూర్యనారాయణరెడ్డి, ఏలుకుంట్ల లక్ష్మీనారాయణ, గంధమనేని నారాయణస్వామి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మడకశిర : యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి వై.జోగప్ప, మూడ్ల గిరియప్ప ఆధ్వర్యంలో పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు కె.భూతన్న, గుడిబండ మండల అధ్యక్షులు డి.నరసింహప్ప, ఈశ్వరప్ప, ఓబన్న,మహంతేష్, వెంకటరమణ, కదిరన్న, వేదాచలం, నంజప్ప, రమేష్, యల్లప్ప, దేవరాజు, విశ్రాంత టీచర్ భవ్య, ప్రభాకర్, రవికుమార్, శివన్న, నాగరాజు పాల్గొన్నారు.

పూలే ఆశయాలను కొనసాగించాలి : కందికుంట

కదిరి టౌన్ : వెనుకబడిన, అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ కొనియాడారు. పట్టణంలోని పూలే విగ్రహానికి కందికుంట పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. మీడియాతో మాట్లాడుతూ పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు.

పెనుకొండ : బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు, న్యాయవాది శివరామకృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శివరామకృష్ణ, రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ సెక్రటరీ న్యాయవాది నాగరాజు రావు పూలే సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు, బిజెపి నాయకులు కృష్ణమూర్తి, చైతన్య వేదిక గౌరవాధ్యక్షులు వెంకటేశులు, ప్రధాన కార్యదర్శి రవి, ఆంద్రోస్, రామకృష్ణ, నారాయణ, రాంపురం రామాంజనేయులు, బోయ బాబు, రమేష్, ధనుంజయ్, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.


ధర్మవరంలో పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు..

మడకశిర : పట్టణంలోని అమరాపురం బస్టాండ్ ఆవరణలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, కన్వీనర్లు మనోహర్, లక్ష్మీనారాయణ, కలమడి సర్పంచ్ నాగరాజు, బేగార్లపల్లి రవికుమార్, తిమ్మరాజు, ఉమా శంకర్ రంగయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శులు, కౌన్సిలర్లు, సర్పంచులు క్లస్టర్ యూనిట్ భూత్ ఇన్చార్జిలు, టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు అన్నీ టిడిపి అనుబంధ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

పుట్టపర్తి క్రైమ్ : మహాత్మ జ్యోతి రావు పూలే చిత్రపటానికి టిడిపి జిలా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ పూలమాల వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అధ్యక్షుడు జయప్రకాష్, నాయకులు నాగరాజు, బాలాజీ, వాల్మీకి శంకర్, హరి, నరసింహులు, గంగాద్రి పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వ్యక్తి అనుమానాస్పద మృతి

ధర్మవరం టౌన్ : పట్టణంలోని సంజయ్ నగర్‌లో గురువారం సాయంత్రం గుజరీ వ్యాపారి అనుమానాస్పదస్థితిలో మృతి చెందాడు. వన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు.. పట్టణంలోని సంజయనగర్‌కు చెందిన షేక్ మస్తాన్‌వలి(48) గాంధీనగర్ సమీపంలో గుజరీ వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషించుకునే వాడు. సాయంత్రం ఇంట్లో బాత్‌రూంకు వెళ్లిన మస్తాన్‌వలి ఎంతసేపటికీ బయటకు రాకపోవడంతో భార్య పర్వీన్ వెళ్లి చూడగా విగతజీవిగా పడి ఉన్నాడు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో సిఐ సుబ్రహ్మణ్యం సంఘ టనా స్థలానికి చేరుకుని శవాన్ని పరిశీలించారు. మృతదేహంపై ఎలాంటి గాయాలు లేవని, పోస్టుమార్టం కోసం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని తెలిపారు. మృతునికి భార్య పర్వీన్, కుమారుడు షెక్షావలి ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు.

బావిలో పడి వృద్ధురాలు...

నల్లచెరువు : మండలంలోని కె.పూలకుంట గ్రామం దామవాండ్ల పల్లికి చెందిన ఆదెమ్మ(68) గురువారం బావిలో పడి మృతిచెందింది. వివరాలు.. ఆమెను నెల రోజుల క్రితం కుక్క కరిచింది. దీనికి తోడు వేలుకు ఆపరేషన్ చేయించారు. అప్పటి నుంచి మానసిక పరిస్థితి సరిగా ఉండేది కాదు. ఈ క్రమంలో బుధవారం ఇంట్లో ఎవరూ సమయంలో ఇంటి నుంచి బయటకి వెళ్లింది. గురువారం ఓ బావిలో శవమై కనిపించిందని ఆమె కుమారుడు నాగార్జున ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్ఐ కెఎం.లింగన్న సిబ్బందితో వెళ్లి మృతదేహాన్ని బావిలో నుంచి వెలికి తీసి కదిరి ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

బైక్ అదుపుతప్పి ఒకరికి గాయాలు

రొద్దం : మండలంలోని ఆర్.మరవపల్లి గ్రామ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. గ్రామ సమీపంలోని ఇండియన్ పెట్రోల్ బంకులో పని చేస్తున్న రవి మధ్యాహ్నం భోజనంలోకి కూరలు తెచ్చుకొనేందుకు రొద్దం వెళ్లి వస్తుండగా మరవపల్లి వద్ద ఉన్న కల్వర్టు వద్దకు రాగానే వెనుక వైపు నుంచి కారు వేగంగా రావడంతో భయపడి అదుపు తప్పి కల్వర్టు కిందకు పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అటుగా వెళ్తున్న వారు గమనించి సమాచారం ఇవ్వడంతో పెట్రోల్ బంకు వారు అక్కడికి చేరుకొని రవిని రొద్దం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం హిందూపురంలోని బాలాజీ ఆసుపత్రి తరలించారు. అయితే కారు ఆపకుండా పావగడ వైపు వెళ్లింది.

కెజిబివి విద్యార్థినులకు గోల్డ్ మెడల్

చిలమత్తూరు : జంప్ రోప్ స్కిప్పింగ్‌లో స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ (కెజిబివి)కు చెందిని ముగ్గురు విద్యార్థినులు గోల్డ్ మెడల్ సాధించారని ఎస్ఓ అనితకుమారి గురువారం తెలిపారు. మధ్యప్రదేశ్‌లో మార్చి 31 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకూ జరిగిన నేషనల్ సీనియర్ జంప్ రోప్ స్కిప్పింగ్‌లో విద్యార్థినులు చంద్రప్రియ, ఎస్.రిన్సి, గిరిజ పాల్గొని ముగ్గురూ వివిధ విభాగాల్లో ప్రతిభ చాటి గోల్డ్ మెడల్స్ సాధించారన్నారు. చంద్రప్రియ జపాన్ దేశంలోని టోక్యోలో జరిగే ఇంటర్నేషనల్ పోటీలకు అర్హత సాధించినట్లు తెలిపారు. మెడల్ సాధించిన విద్యార్థినులను ఎంఇఓ సాల్మన్‌రాజ్, కెజిబివి ఉపాధ్యాయినులు, సిబ్బంది, తోటి విద్యార్థినులు అభినందించారు.

గోల్డ్ మెడల్ అందుకుంటున్న కెజిబివి విద్యార్థినులు

జాతీయ స్థాయి పోటీల్లో బంగారు పతకం

పుట్టపర్తి రూరల్ : జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పుట్టపర్తి వాసి హరీష్‌కుమార్ బంగారు పతకం సాధించాడు. ఈ నెల 8వ తేదీ నుంచి హైదరాబాద్‌లో జరిగిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొ ని బంగారు పతకం సాధించాడు. ఎపి తరఫున ప్రాతినిధ్యం వహించిన హరీష్ కుమార్ 8.3 కిలోల విభాగంలో 690.5 కిలోల బరువు ఎత్తి బంగారు పతకం సాధించాడు. సార్వాట్ విభాగంలో 273 కిలోలు, బెంచ్ ప్రైజ్ విభాగంలో 130 కిలోలు, డెడ్ లిఫ్ట్ విభాగంలో 287.5 కిలోల బరువు ఎత్తడంతో బంగారు పతకం దక్కింది. హరీష్‌కుమార్‌ను కోచ్ బాలగోవింద్, తివారీ, ప్రవీణ్‌కుమార్, అభినందించారు.

బంగారు పతకం తీసుకుంటున్న హరీష్ కుమార్

డాక్టరేట్ గ్రహీత గీతాంజలిచౌదరికి సన్మానం

ముదిగుబ్బ : ముదిగుబ్బకు చెందిన లింగుట్ల గీతాంజలిచౌదరి గత నెలలో ఢిల్లీలోని మీరట్ యూనివర్సిటీ నుంచి కీటక శాస్త్రంలో ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందిబాయ్ పటేల్ నుంచి డాక్టరేట్ పట్టా పొందిన విషయం తెలిసిందే. సిపిఐ, కాంగ్రెస్‌పార్టీల మండల కన్వీనర్లు చల్లా శ్రీనివాసులు, బాసినేని ప్రభాకర్, టిడిపి నాయకులు అమరా చెన్నకేశవులు గురువారం ఆమె ఇంటికి వెళ్లి సన్మానించి, అభినందనలు తెలిపారు.

గీతాంజలిచౌదరిని సన్మానిస్తున్న నాయకులు

వైసిపికి బిసిలు గుణపాఠం చెప్పాలి

రొళ్ల : ఎన్నికల్లో బిసిలంతా ఏకమై వైసిపి ప్రభుత్వానికి గట్టిగా గుణపాఠం చెప్పాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ కోరారు. రొళ్ల మండలంలోని ఎం.రాయపురం గ్రామంలో గురువారం నిర్వహించిన 'జయహో బిసి' కార్యక్రమంలో ముఖ్యఅతిథి సునీల్‌కుమార్‌ను బిసి నాయకులు శాలువా తో సన్మానించారు. సునీల్ కుమార్ మాట్లాడుతూ వైసిపి అవినీతి, అరాచక ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. చంద్రబాబుతోనే బిసిల సంక్షేమం సాధ్యమన్నారు. బిసిలకు అన్ని రంగాల్లో అధిక ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ టిడిపి అన్నారు. టిడిని స్థానిక సంస్థల్లో బిసిలకు రిజర్వేషన్ కల్పించగా, జగన్ 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించి బిసిలకు అన్యాయం చేశారన్నారు. బిసిలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం మినహా ఒక్క రూపాయి నిధులు కూడా ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో పాండురంగప్ప, సురేష్, జయరామిరెడ్డి, చిక్కన్న, రామేగౌడ్, చంద్రప్ప, తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలుకు దీటుగా 'సూపర్‌సిక్స్'

మడకశిర : వైసిపి ప్రకటించిన నవరత్నాలు పథకాలకు దీటుగా టిడిపి 'బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ', సూపర్ సిక్స్ పథకాలు ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. రొళ్ల మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ముందుగా రొళ్ల ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకోవడంతో పాటు టిడిపి పథకాలను ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వి.ఎం.పాండు రంగప్ప, సురేష్, జయరామరెడ్డి, సన్న మారేగౌడ్, చిక్కన్న, రమేష్, కృష్ణప్ప, రామన్న, రవికుమార్ పాల్గొన్నారు.

టిడిపితోనే బిసిలకు న్యాయం

రొద్దం : రాష్ట్రంలో బిసిలకు టిడిపితోనే న్యాయం జరుగుతుందని ఆ పార్టీ మండల నాయకులు తెలిపారు. మండలంలోని దొడగట్ట గ్రామపంచాయతీ లో గురువారం టిడిపి ఆధ్వర్యంలో జయహో బిసి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నాయకులు ఇంటింటికీ వెళ్లి బిసిల కోసం టిడిపి ప్రకటించిన సంక్షేమ పథకాల ను వివరించారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నరహరి, సుబ్బరత్నమ్మ, నరసింహులు, చిన్నప్పయ్య, వెంకటరామిరెడ్డి, చంద్రమౌళి, టైలర్ ఆంజనేయులు, మాధవనాయుడు, నరసింహులు, రాము, హరీష్, నాగరాజు, రుద్ర, ఎం.కొత్తపల్లి సర్పంచి నాగరాజు, అంజనప్ప, చిన్నవీరన్న, రామచంద్ర, రామాంజనేయులు, దుర్గప్ప, ఆటో రామచంద్ర పాల్గొన్నారు.